క్లుప్తంగా

జీవై గిరికి నివాళి

జనగామ రూరల్: సామాజిక రుగ్మతలపై కలం, గళం విప్పిన అభ్యుదయ కవి జీవై గిరి ఆశయాలను నెరవేర్చాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న అన్నారు. జీవై గిరి వర్ధంతి సందర్భంగా ఆదివారం సీపీఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు మంగళంపల్లి జనార్ధన్, సోమయ్య, కృష్ణ పాల్గొన్నారు.

రామకృష్ణకు ప్రశంస పత్రం



పాలకుర్తి: పాలకుర్తిలోని విద్యుత్ శాఖలో పనిచేస్తున్న జూనియర్ లైన్‌మన్ తాళ్ల రామకృష్ణ ఉత్తమ సేవలందించినందుకు వరంగల్‌లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాల్లో సీఎండీ వరుణ్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఈ వేణుమాధవ్, డీఈ హుస్సేన్ నాయక్, ఏఈ రణధీర్‌లు రామకృష్ణకు అభినందనలు తెలిపారు.

రాములు మృతి తీరని లోటు

పాలకుర్తి టౌన్: మండలంలోని దర్దేపల్లి గ్రామ పరిధి గూడెల్లిగూడేనికి చెందిన నల్ల రాములు మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మాజీ ఉప సర్పంచ్ నల్ల బుచ్చిరెడ్డి తండ్రి రాములు అనారోగ్యంతో మృతి చెందగా ఆయన చిత్రపటానికి దయాకర్‌రావు ఆదివారం పూలమాలవేసి నివాళులర్పించారు.

విద్యార్థి జేఏసీ పోరాటంతోనే ప్రత్యేక రాష్ట్రం

దేవరుప్పుల: ఐదున్నర దశాబ్దాల నుంచి మూడున్నర దశాబ్దాల కిందట వరకూ వామపక్ష భావజాల విద్యార్థి జేఏసీ మిలిటెంటు పోరాట ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని ఉస్మానియా జేఏసీ వ్యవస్థాపక సభ్యులు ఇప్ప పృథ్వీరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థుల మిలిటెంట్ పోరాటాలు, అమరవీరుల త్యాగాల పునాదుల మీదనే ఆవిర్భవించిన ఈ భౌగోళిక తెలంగాణ ప్రజాస్వామిక తెలంగాణగా మారినప్పుడే అమరవీరుల త్యాగాలకు, తెలంగాణ పోరాటానికి సార్థకత ఏర్పడుతుందన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఏఎస్సైకి తీవ్రగాయాలు

చిల్పూరు: మండలంలోని చిన్నపెండ్యాల గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏఎస్సై సురేందర్‌కు తీవ్రగాయాలయ్యాయి. సిద్దిపేట కమిషనరేట్‌లో ఏఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న సురేందర్ హనుమకొండ నుంచి స్వగ్రామం నారాయణగిరికి ద్విచక్ర వాహనంపై బయలు దేరాడు. చిన్నపెండ్యాల గ్రామ సమీపంలో యూటర్న్ తీసుకుంటుండగా హైదరాబాద్ నుంచి హనుమకొండకు వెళ్తున్న టాటాఏస్ ట్రాలీ వేగంగా ఢీకొనడంతో బైక్ బోల్తా పడింది. ఈ ఘటనలో సురేందర్‌కు చేయి, కాలు విరిగి గాయపడ్డాడు. స్థానిక ఎస్సై ముత్యం రాజేందర్ ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన ఏఎస్సైని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకున్నారు.

కారు, బైక్ ఢీ.. ముగ్గురికి తీవ్ర గాయాలు

రఘునాథపల్లి: హనుమకొండ–హైదరాబాద్ జాతీయ రహదారిలోని నిడిగొండ యూటర్న్ వద్ద బైకు, కారు ఢీ కొన్న సంఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం..మండలంలోని కన్నాయపల్లికి చెందిన మంతపురం ప్రశాంత్, మంతపురం బాలస్వామి మరో గ్రామానికి చెందిన వారి స్నేహితుడు కానుకుంట్ల క్రాంతి ద్విచక్రవాహనంపై పని నిమిత్తం జనగామకు వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తున్నారు. నిడిగొండ హనుమాన్ టెంపుల్ యూటర్న్ వద్ద రోడ్డు దాటుతున్న క్రమంలో హనుమకొండ నుంచి జనగామ వైపు వెళ్తున్న కారు వేగంగా ఢీ కొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న ప్రశాంత్, క్రాంతి, బాలస్వామికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గుర్తించి క్షతగాత్రులను జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. తీవ్ర గాయాలైన బాలస్వామి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు.

బైకులు ఢీ.. ఇద్దరికి గాయాలు

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని ఛాగల్లు గ్రామంలో జాతీయ రహదారిపై బైకులు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన సంఘటన ఆదివారం సాయంత్రం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. ఛాగల్లు గ్రామానికి చెందిన ఆకుల బుగులయ్య కొత్తపల్లి శివారులోని వ్యవసాయ బావి వద్దకు ఆదివారం ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. ఈ క్రమంలో ఛాగల్లు శివారులో జాతీయ రహదారిపై క్రాసింగ్ వద్ద రోడ్డు క్రాస్ చేస్తుండగా పాలకుర్తి మండలం మల్లంపల్లి బిక్యనాయక్ తండాకు చెందిన బానోత్ రఘు పాలకుర్తి నుంచి హైదరాబాద్‌కు బైక్‌పై వెళ్తూ బుగులయ్య బైక్‌ను ఢీకొట్టాడు. ఈ క్రమంలో ఇద్దరు ఎగిరి రోడ్డుపై పడగా గాయపడ్డారు. స్థానికులు అందించిన సమాచారం మేరకు గాయపడ్డ ఇద్దరిని 108 అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

రఘునాథపల్లి తహసీల్‌లో..



చిల్పూరు: ఎంపీడీఓ కార్యాలయంలో..



నర్మెట: పోలీస్ స్టేషన్‌లో..



జనగామ: మార్కెట్‌లో జెండా ఎగురవేస్తున్న కార్యదర్శి శ్రీనివాస్



పాలకుర్తి: పోలీస్ స్టేషన్‌లో..



ఘనంగా దశాబ్ది ఉత్సవాలు

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్, పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం అమరులకు నివాళులర్పించి తెలంగాణ ఉద్యమకారులను సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

\- సాక్షి నెట్‌వర్క్



జనగామ: ఎన్పీడీసీఎల్ జిల్లా కార్యాలయంలో జెండా ఎగుర వేసిన ఎస్ఈ వేణుమాధవ్



స్టేషన్‌ఘన్‌పూర్: జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఆర్డీఓ డీఎస్ వెంకన్న



లింగాలఘణపురం: తహసీల్దార్ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్ వినయలత



పాలకుర్తి: కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో..



జఫర్‌గఢ్: ఎంపీడీఓ కార్యాలయంలో..



కొడకండ్ల: శ్రీకాంతాచారి చిత్ర పటానికి నివాళులర్పించిన నాయకులు



చిల్పూరు: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..



తరిగొప్పుల: తహసీల్దార్ కార్యాలయం వద్ద..



జఫర్‌గఢ్ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు



స్టేషన్‌ఘన్‌పూర్: కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద..



పాలకుర్తి: తహసీల్దార్ కార్యాలయంలో..



బచ్చన్నపేట: ఎంపీడీఓ కార్యాలయంలో..



స్టేషన్‌ఘన్‌పూర్: వేడుకల్లో జెడ్పీ స్టాండింగ్ కమిటీచైర్మన్ రవి



దేవరుప్పుల: ఉద్యమకారులకు సన్మానం



పాలకుర్తిటౌన్ ఎంపీడీఓ కార్యాలయంలో..



స్టేషన్‌ఘన్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో..



నర్మెట: జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ తేజావత్ గోవర్ధన్



దేవరుప్పుల: శ్రీకాంతాచారి తండ్రి వెంకటాచారిని సన్మానిస్తున్న అధికారులు



బచ్చన్నపేట: తహసీల్‌లో..

శ్రీకాంతాచారి ప్రాణత్యాగం చిరస్మరణీయం




శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ సావిత్రి

దేవరుప్పుల: తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన కాసోజు శ్రీకాంతాచారి చిరస్మరణీయంగా నిలుస్తారని ఎంపీపీ బస్వ సావిత్రి అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గొల్లపల్లి బస్‌స్టేజీ వద్ద శ్రీకాంతాచారి స్మారక విగ్రహానికి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆయన తండ్రి వెంకటాచారితో కలిసి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. అమరుల ఆశయాల సాధన కోసం కేసీఆర్ రాష్ట్ర పునర్నిర్మాణం కోసం పాటుపడిన అభివృద్ధి ఫలాలు చరిత్రలో నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో వైస్ఎంపీపీ విజయ్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీలు జాకీర్, ఉపేందర్, తోటకూరి రేణుక కిష్టయ్య, కోఆప్షన్ సభ్యులు మజార్‌పాషా, దుబ్బాక రత్నాకర్ రెడ్డి, తీగల పరుశరాములు, సత్యనారాయణ, జక్కి నర్సయ్య ,సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగం పోయింది.. ఆదుకోండి

జనగామ రూరల్: తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నందుకే తన ఆర్టీసీ సెక్యూరిటీ గార్డు ఉద్యోగం పోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో తనను ఆదుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డిని బాధితుడు కరీంనగర్ జిల్లా కోనారావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన వనపర్తి విద్యాసాగర్ కోరారు. తనకు న్యాయం చేయాలని కోరుతూ పరకాల మండలం మల్లక్కపేట ఆంజనేయ స్వామి ఆలయం నుంచి విద్యాసాగర్ చేపట్టిన పాదయాత్ర జనగామకు ఆదివారం చేరుకుంది. ఈ సందర్భంగా విద్యాసాగర్ తన గోడు వెల్లబోసుకున్నారు.

ఉత్తమ విద్యార్థులకు నగదు అందజేత



నగదు అందజేస్తున్న నాగయ్య

పాలకుర్తి టౌన్: పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు రిటైర్డ్ ఉద్యోగి ధార నాగయ్య నగదును అందజేశారు. ఆదివారం పాఠశాల ఆవరణలో జరిగిన సమావేశంలో జీడీ వైష్ణవికి రూ. 5 వేలు, అలకుంట్ల రమ్యకు రూ. 3 వేలు, శివరాత్రి పూజకు రూ. 2 వేలు, ఎన్ఎంఎంఎస్‌లో ప్రతిభ చూపిన అలకుంట్ల కీర్తనకు రూ. 1,000 నగదును అందించారు. హెచ్ఎం రాంమోహన్ రావు, వెంకటేశ్వర్లు, శౌరిలు, సూర్యప్రకాశ్ పాల్గొన్నారు.

ఆస్పత్రిలో అన్ని వసతులు కల్పిస్తున్నాం..



పేషెంట్లకు వైద్యపరీక్ష చేస్తున్న సూపరింటెండెంట్ శ్రీనివాస్

బచ్చన్నపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఆసుపత్రికి వచ్చే వారికి అన్ని వసతులు కల్పిస్తున్నామని సీహెచ్‌సీ సూపరింటెండెంట్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆస్పత్రిలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఆస్పత్రిలో గర్భిణులకు ప్రసవాలు కూడా చేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు ఆస్పత్రిలో పది నార్మల్ ప్రసవాలు చేశామన్నారు. మహిళల కోసం ప్రత్యేక వైద్యులు ఉన్నారన్నారు. కరెంట్ పోయినా ఇబ్బంది కలుగకుండా ఇన్వర్టర్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఆశలు, ఏఎన్ఎంలు గ్రామాల్లో ప్రజలకు ప్రభుత్వ ఆస్పత్రిలో సేవలపై అవగాహన కల్పించాలని అన్నారు. వైద్యులు సిద్దార్థరెడ్డి, మహేష్, రూపాదేవి, సీహెచ్ఓ జంగమ్మ, హెచ్ఈఓ బుచ్చిరెడ్డి, హెడ్ నర్స్ రోహిణి, స్టాఫ్ నర్సు శ్రీలత, కవిత, రాజు, ఫార్మాసిస్టు బొడ్డు శ్రీనివాస్, సిబ్బంది శ్వేత పాల్గొన్నారు.

చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం



అక్షరాభ్యాసం చేయిస్తున్న వేదపండితులు

జనగామ: నూతన విద్యా సంవత్సరం పురస్కరించుకుని పట్టణంలోని న్యూ వావ్ కిడ్జ్ స్కూల్‌లో ఆదివారం వేద పండితులు కాసోజు రాజేశ్వరాచార్యులు మంత్రోచ్ఛరణల నడుమ చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. తల్లిదండ్రులు, పిల్లలతో ప్రత్యేక పూజలు చేయించిన అనంతరం అక్షరాభ్యాసం చేసి ఆశీర్వదించారు. సామూహిక అక్షరాభ్యాసంతో మొట్ట మొదటి సారిగా పాఠశాలలో చేర్పించడం సంతోషంగా ఉందని తల్లిదండ్రులు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బాల్దె గణేష్, మోటె స్వప్న, కర్రె కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'తెలంగాణ తల్లిని విస్మరించిన పాలకవర్గాలు'

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు స్థానిక తెలంగాణ తల్లి విగ్రహాన్ని విస్మరించారని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గాదె పృథ్వీ అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక తెలంగాణ తల్లి విగ్రహానికి ఆయన ఆదివారం పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. రజాక్, పవన్, సాయి ఉన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

చిల్పూరు: యువత విద్యతో పాటు క్రీడల్లో రాణించి గ్రామానికి మంచి పేరు తేవాలని అరూరి గట్టు మల్లు ఫౌండేషన్ కార్యదర్శి ఇల్లందుల సుదర్శన్ అన్నారు. మండలంలోని చిన్నపెండ్యాల గ్రామంలో ఆదివారం అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువకులకు క్రికెట్ కిట్లను ఆయన పంపిణీ చేశారు. శ్రీనివాస్, లింగమూర్తి, రవీందర్‌రెడ్డి, తుమ్మల రాజు, గడ్డమీది అశోక్, ప్రభాకర్, వెంకటేష్, పల్లె బరత్, పూజారి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ అభినందనీయం



విద్యార్థులు, పేరెంట్స్‌తో సంఘం నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: చదువులో, పోటీ పరీక్షల్లో శివునిపల్లికి చెందిన మున్నూరుకాపు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపడం అభినందనీయమని కులసంఘం పెద్దలు తోట భిక్షపతి, మాజీ సర్పంచ్ కొంతం శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ తోట సత్యం అన్నారు. ఇటీవల వివిధ పోటీపరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపిన మున్నూరుకాపుకు చెందిన విద్యార్థులకు, పేరెంట్స్‌ను ఆదివారం శివునిపల్లిలో కాపు సంఘం, మిత్ర పరపతి సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. మున్నూరుకాపు సంఘం పెద్దలు తోట సత్యం, తోట వెంకటేశ్వర్లు, చిగురు సరిత, తోట సోమయ్య, గాండ్ల రంగయ్య, గాండ్ల రాజు, పిట్టల యాదగిరి, గాండ్ల మహేందర్, తోట కుమార్, తోట రమేష్, చింతపండు నాగేందర్, కొంతం దినేష్, తోట అనీల్ పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



స్టేషన్‌ఘన్‌పూర్: ఉపాధ్యాయులతో పూర్వవిద్యార్థులు



బచ్చన్నపేట: సమ్మేళనంలో పూర్వవిద్యార్థులు

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని సముద్రాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2006–07 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళ కార్యక్రమాన్ని ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య స్మృతులను నెమరువేసుకున్నారు. విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

2003–04 బ్యాచ్..

బచ్చన్నపేట: మండలంలోని పోచన్నపేట ప్రభుత్వ పాఠశాలలో 2003–2004 బ్యాచ్ చదువుకున్న ఎస్ఎస్‌సీ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమేశనాన్ని ఆదివారం భువనగిరి ఎల్లమ్మ దేవాలయం వద్ద నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.